వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 186 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-










# మన్మోహన్ సింగ్ ఇకలేరు




మన్మోహన్ సింగ్

-ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మాజీ ప్రధాని కన్నుమూత
- సోనియా ప్రభృతుల నివాళి
- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ సంతాపం

భారత మాజీ ప్రధానమంత్రి, ప్రఖ్యాత ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ (92)ఇకలేరు. కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న సింగ్.. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి 9.51 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఎయిమ్స్ మీడియా సెల్ ప్రొఫెసర్ ఇన్‌చార్జి డాక్టర్ రిమా దాదా ఒక ప్రకటన విడుదల చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఇకలేరని చెప్పడానికి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన కొంతకాలంలో ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. గురువారం నాడు ఉన్నపళంగా స్పృహ కోల్పోయారు. దీంతో ఆయనను రాత్రి 8.06 గంటలకు ఎయిమ్స్‌లోని అత్యవసర వైద్య చికిత్స విభాగానికి తీసుకొచ్చారు. శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ ఆయనను కాపాడలేకపోయాం. 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లుగా నిర్ధారిస్తున్నాం' అని డాక్టర్ రిమా ప్రకటించారు. మన్మోహన్‌ను ఆస్పత్రికి తరలించారన్న వార్త అందగానే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ తదితరులు హుటాహుటిన ఎయిమ్స్‌కు పరుగులు తీశారు. అప్పటికే ఆయన మరణించారని తెలియడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. సహచర నేతకు సోనియా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ(ఎం)తో పాటు దేశంలోని రాజకీయ పక్షాలు తీవ్ర సంతాపం ప్రకటించాయి.

**ప్రజా స్వేచ్ఛ న్యూఢిల్లీ :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం యావత్ దేశాన్ని కలిచివేసింది.దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించిన ఆర్థిక వేత్తగా మన్మోహన్ చిరస్మరణీయంగా నిలిచిపోతారని, ఆయన మరణం దేశానికి తీరని లోటు అని రాష్ట్రపతి ముర్ము తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. దేశం ఒక గొప్ప నేతను కోల్పోయిందని సామాజిక మాధ్యమాల్లో మోడీ పేర్కొన్నారు. అతి సామాన్య వ్యక్తి నుంచి గౌరవప్రదమైన ఆర్థిక వేత్తగా ఆయన ఎదిగారని కొనియాడారు. ఆర్థికమంత్రి సహా వివిధ ప్రభుత్వ పదవుల్లో ఉంటూ దేశానికి ఆర్థిక విధానాన్ని అందజేసి చెరగని ముద్ర వేశారని తెలిపారు. పార్లమెంటులో ఆయన చేసిన ప్రసంగాలు సైతం ఎంతో అర్థవంతమైనవని, దేశ ప్రధానమంత్రిగా ప్రజల జీవనాన్ని మెరుగుపర్చేందుకు ఎంతో కృషి చేశారని మోడీ శ్లాఘించారు. గ్రామీణ భారతావని అభివృద్ధికి తపించిన ఆర్థిక వేత్త దేశంలో ఆర్థిక సరళీకరణ విధానాలకు రూపకల్పన చేసిన ఆర్థిక వేత్తగా పేరు గడించిన మన్మోహన్ సింగ్ 1991 అక్టోబర్‌లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991-96 మధ్యకాలంలో నాటి ప్రధాని పివి నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో సరళీకరణ ఆర్థిక విధానాలకు బీజం పడింది ఈ కాలంలోనే. ఆ తర్వాత 2004-09లో ఐక్య ప్రగతిశీల కూటమి (యూపీఏ) సారథ్యంలో ఏర్పాటైన ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా మన్మోమన్‌సింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈ కాలంలోనే వామపక్షాలు ప్రధానంగా సీపీఐ(ఎం) చొరవతో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, భూ సేకరణ చట్టం, సమాచార హక్కు చట్టం వంటి ప్రగతిశీల చట్టాలను తీసుకొచ్చి భారతావనిని ప్రత్యేకించి గ్రామీణ భారత్‌లో ప్రజల జీవనోపాధులను పెంపొందించేందుకు ఎనలేని కృషి చేశారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

